
కథ

# కొత్త పంచె

కరణం రాజేశ్వరరావు




అదో పూరి గుడిసె. గుడిసె కన్నాల్లోంచి సూరీడు తొంగి చూస్తున్నాడు. గుడిసెలోని దారిద్ర్యాన్ని చూసి చలించి పోయాడేమో... పాపం!... ఇక చూళ్లేక మబ్బుల చాటుకు వెళ్లాడు.

అలిమేలు చేటలో కాసిన్ని స్టోర్ బియ్యం వేసుకొని రాళ్లు, మట్టి పెళ్లలూ ఏరుతూ ఇలా అనుకొంటోంది.

"ఏం బీమో ఏమో. టోరులో కావల్సినవన్ని యీరు. ఒక్కోపారి ఒగో రకం ఇత్తారు. ఈ సారి ఇచ్చిందే బీమునిండా రాళ్లురప్పా సానా ఉండాయి. ముగ్గాసన కూడా వత్తా ఉండాయి. ఏందో ఇట్టాటివన్నా ఇత్తా ఉండారు. కాలే కడుపుకు మాడే గంజనుకొని యింత తిని బతికి బట్ట గడతా ఉండాము. టోరులో బీమేమొ ఇత్తారు కానీ మిగిలిందే సరుకులన్నీ పిరుమే...." ఇట్లా ఆలోచనల్లో మునిగిన అలిమేలు వాకిట్లోని చప్పుడుకు తలెత్తి చూసింది.

మొగుణ్ణి చూసి చేట పక్కన పెట్టేసి చెంబుతో నీళ్లిచ్చింది. నరసింహులు కాళ్లూ మొకం కడుక్కొని వచ్చాక "యాడికి పోయింటివి మామా! నీకోసం మల్లన్న ఎచ్చిండ" అని అడిగింది అలిమేలు. "ఇంగాడికి పోతా... బాయికాడికి పోయింటి. రాగి

పైరుకు నీళ్లు లేక ఎండిపోతా ఉండాది. చేతికొచ్చిన పంట నోటికి రాకుండా పోతా వుంటే కడుపు మండుతా వుండాది. నీళ్లు పెడదామంటే కరెంట్ లేదు" బాధతో అన్నాడు నరసింహులు టవలుతో ముఖం తుడుచుకుంటూ.

అలిమేలు తట్టలో ఓ ముద్ద, ఇంత ఊరబిండి వేసుకొని వచ్చి నరసింహులు ముందర పెట్టింది.

నరసింహులు రెండు ముద్దలు తిన్నాక అలిమేలు వేపు చూస్తూ ఇలా అన్నాడు.

"యాలంట మల్లన్న వచ్చింది?" వివరాల్ని ఆరా తీస్తున్నట్టుగా అడిగాడు.

"యాలో... సాదరి పిలుత్తా ఉండాడంట. బిరీన పోవల్లని సెప్పు" నరసింహులు కాస్తా ఆలోచనలో పడ్డాడు., ఏదో జ్ఞప్తికి వచ్చినట్లుగా "ఔను... రేపు నామినేషన్ ఏత్తా వుండారు గదా! అందుకే ఉంటుంది. జనాల్ని దండిగా పోగు చేసుకొని పోయి ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ ఏయ్యాల్లంట. వాళ్ల బలాన్ని బాగా సూపిచ్చల్లంట".

"అదే ఉండొచ్చు మామా" అంది అలిమేలు మామ ఆలోచల్ని బలపరుస్తూ.

"ఏందో... పనీపాటా యిడిసిపెట్టి వాళ్లు ఎప్పుడు రమ్మంటే అప్పుడు పోవల్ల. ఈడసూత్తే పైర్లెండిపోతా ఉండాయి. ఇది సెబితే వాళ్ల సెవుల్లో పడదు. పోకపోతే వాళ్లకు కోపం. 'ఏరా! ఇంగో పార్టీ కల్లా పోయేకి సూత్తాండావేరా' అని కండ్లెర్రగ సేసుకొని సూత్తారు' అయిష్టంగా ఉన్నా పోక తప్పదన్నట్టు అభిప్రాయాన్ని తెలిపాడు నరసింహులు.

"ఔ.. మామా... ముందుసారి ఎలెచ్చన్లలో ఇల్లు కట్టుకోను జాగా ఇత్తామని సెప్రి. ఏదీ? యాడిచ్చిరి. ఓటయిపోయినాక మనకతే మరిచి పోతారు. వాళ్ల దగ్గరికి పోయి నిలబడ్డా మన దిక్కైనా సూడరు. మాటలాడరు. ఇప్పుడేమో మనిసి మీద మనిసిని ఇంటి సుట్టూ తిప్పా ఉండారు." బాధతో అనింది అలిమేలు.

"ఏం సేత్తాం మన కర్మ, మన్లాంటి పేదోల్ల కోపాలు పెదివికి సేటని పెద్దోళ్లు ఊరికే అనిండారా" అంటూ తట్టలో చేయి కడుక్కొని లేచాడు నవసింహులు.

"పెట్టెలో అంగీ ఉండల్ల సూడు అలిమేలూ! తీస్కరా" అని పురమాయించాడు.

పెట్లో ఉండే చిరిగిపోయిన రెండు మూడు పంచెలూ, ఓ అంగీ, బనియనూ చూస్తూ 'మామకు పంచెలే లేవే పాపం' అని కన్నులు చెమ్మగిల్లగా కొంగుతో తుడుచుకొంది.

"బిరీన తా అలిమేలూ" అని కేకేశాడు నరసింహులు.

"ఇదిగో మామా తెత్తా ఉండా" అని అంగీ తీసుకొనిపోయి ఇచ్చింది.

నరసింహులు అంగీ తొడుక్కుని ఎలా ఉంది అన్నట్లు అలిమేలువేపు ఓసారి ఓరగా చూసి అద్దంలో అటూఇటూ చూసుకొన్నాడు.

"మామా, టౌనుకు పోతా వుండావు కదా! సూడు నీ పంచి ఎట్టా సినిగి పోయిందో, కొత్త పంచె ఒగటి కొనుక్కో మామా" అని మాటల్లో అనురాగం, ఆప్యాయతలు రంగరించి అనింది.

"యాల అలిమేలూ! ఇంగా గట్టిగుంది. ఒకటి రెండు సిన్న బొక్కలు పడిండాయి అంతే. ఇంగో నెలైనా కట్టుకోవచ్చు. సెనిక్కాయలు అమ్మినాక కొనుక్కుంటాలే. సూడు... నీ సీర ఎంత సిరిగి పోయిందో. ఆ సాదరి నడిగి దుడ్లిప్పించుకొని ఒగ సీర తెత్తాను అలిమేలూ" అని ప్రేమ పొంగుతుండగా అన్నాడు నరసింహులు.

"ఇబుడేమంత మించిపోయింది మామా! నా సీరకు, ఇంట్లో ఉండే ఆడోళ్లకు ఎట్టా సీర కట్టుకున్నా సరిపోతుంది. బయట తిరిగే మగోల్లే బాగుండల్ల. నీవే ఒగ పంచి కొనుక్కో మామా!" అని మామకు తనమీదెంత ప్రేముందో తెలుసుకొని లోలోన మురిసిపోసాగింది అలిమేలు.

"సర్లే, నేను మల్లా కొనుక్కుంటాను కానీ నీకు సీరతెత్తాను, అలిమేలూ" అని బుగ్గ మీద మీటాడు.

"పో... మామా... రాత్రానూ నీ సిలిపి సేట్టలు ఎక్కువయితా ఉండాయి" అని మెలికలు తిరిగి పోయింది అలిమేలు.

"పోతాను అలిమేలూ" అన్నాడు నరసింహులు.

"దోసం లేదను మామా! పోయి వత్తానని అనల్ల. ఒగసారి కూసోని పో మామా!" అని శకునంపై తన నమ్మకాన్ని తెలియజేస్తూ కీడుని శంకిస్తూ అంది అలిమేలు.

"అట్టాగేలే" అని నిలువకుండా వెళ్లిపోయాడు నరసింహులు.

000

సూర్యుడు విసుగు విరామం లేకుండా వెలుగులు విరజిమ్మే పనిలో మునిగినవాడై అలసి సొలసి ఎర్రబడ్డ ముఖంతో విశ్రాంతి తీసుకోవడానికి పోతున్నాడా అన్నట్టు పడమటి కొండ వెనక్కు మెల్ల మెల్లగా జారుకుంటున్నాడు.

అలిమేలు మామ తనకు కొత్తచీర తెస్తాడనీ, పండుగకు కట్టుకోవాలనీ అలాగే మామకూ ఓ కొత్తపంచె ఉంటే బాగుంటుందనీ అనుకొంది.

## హృతిక్ చిత్రంలో ప్రీతి

'మొహబ్బతే' చిత్రంలో ఓ హీరోయిన్‌గా నటించిన ప్రీతీఝంగియానీ 'తమ్ముడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకూ దగ్గరైంది. ఇప్పుడామెకు నేటి హాటెస్ట్ స్టార్ అయిన హృతిక్‌రోషన్‌తో నటించే అవకాశం కలిగింది. నిజానికి ఇది హీరోయిన్ పాత్ర కాదు. స్పెషల్ అప్పియరెన్సే అయినా ప్రీతి సంతోషంగా ఒప్పుకుందిట. దీంట్లో ఈశాదేవల్ హృతిక్ హీరోయిన్. చిత్రం పేరు 'న తుమ్ జానో న హమ్' (నీకూ తెలియదు నాకూ తెలియదు-అని అర్థం). మరి కొన్ని చిత్రాల్లో కూడా ప్రీతి ఇటువంటి అతిథిపాత్రలు ఎంపిక చేసుకుందట. ప్రీతీ, తెలివిగానే చేశావా?

ఎస్.



తనకు మామ అప్పుడప్పుడు ఇచ్చిన డబ్బులు లెక్క పెట్టింది. యాభై రూపాయలు అయింది.

అదే సమయంలో సైకిలుపై బట్టలమూట పెట్టుకొని ఊరూరా తిరుగుతూ బట్టలమ్ముకొనే ఓ వ్యాపారి అటువేపు వచ్చాడు. ఆయన్ను పిలిచి పంచెలు వ్యాపారం చేసింది. తనవద్ద ఉండే డబ్బుకు సరిపడే ఓ గళ్లలుంగీని మామకు నచ్చే రంగు కలది ఒకటి ఎంపిక చేసుకొని కొనింది. దాన్ని పెట్టెలో దాచింది. పండుగరోజు బయటకు తీసి మామను ఆశ్చర్యంలో ముంచివేయాలని అనుకొంది.

అంతలో.....

ఓ పిల్లవాడు ఒగుర్చుకుంటూ పరుగు పరుగున వచ్చి ఇంట్లో చొరబడ్డాడు. వాణ్ణి చూసి "యాలరా! అట్లా గసపోసుకొని పరుగెత్తుకుంటా వత్తా ఉండావు? ఏమైందో సెప్పరా" అని తొందర పెట్టసాగింది అలిమేలు.

"అక్కా... అక్కా... మరేమో... మనూరి నుంచీ రొండు ట్రాక్టర్లో జనాలు టౌనుకు పోయింత్రి కదా" ఆయాసంతో కాస్తా ఆగాడు.

అలిమేలులో టెన్షన్ పెరిగి పోసాగింది. మనసు ఏదో కీడును శంకిస్తోంది. ఆత్రంతో

## 'అశోక'లో అజిత్

'ప్రేమలేఖ, వాలి' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటుడు అజిత్. షారూఖ్‌ఖాన్ తీస్తున్న 'అశోక' చిత్రంలో ఒక చిన్న కామెడీ పాత్ర ధరించాడు. "నేను షారూఖ్ గారి సోదరుని పాత్ర ధరించాను. దానికి గ్రే షేడ్స్‌వున్నాయి కూడా. 'అశోక' చిత్రంలో చేయటం వల్ల నాకు షారూఖ్‌ఖాన్, సంతోష్‌శివన్, ఫరాఖాన్ వంటి వారితో కలిసి పని చేసే అవకాశం కలిగినందుకు చాలా సంతోషంగా వుంది. అంత మాత్రం చేత నేను తట్టా బుట్టా సర్దుకుని బాలీవుడ్‌కు వెళ్లిపోతున్నానని భావించొద్దు" అంటున్నాడు అజిత్. తెలుగు చిత్రాల్లోనూ అవకాశాలొచ్చాయి కానీ, తనకు తెలుగంత బాగా రాదు కనుక పాత్రలకు న్యాయం చేకూర్చలేడేమోనని భయం. డబ్బింగ్ ప్రభావం వీరంగం చేస్తున్న ఈ కాలంలో ఇలా మాట్లాడటం అజిత్‌కే చెల్లింది. "నాకు యాభై ఏళ్లొచ్చేసరికి నేను నటిస్తూనేవుంటానని అనుకోవటం లేదు. మునుపటిలా దశాబ్దాల తరబడి ఒకే హీరోను జనం కూడా భరించలేరు. ఎందుకంటే వారికి కూడా వేరే రకాల ఎంటర్‌టెయిన్‌మెంట్లున్నాయి. సినిమా ఒక్కటే కాదు. కమలహాసన్, రజనీకాంత్ వంటి నటులు పాతికేళ్లయినా నిలబడేవున్నారు కానీ నేనో పదిహేనేళ్లుంటే సంతోషిస్తాను" అని నిజాయితీగా చెప్తున్న నటుడు అజిత్ ఒక్కడే!

ఎన్.



"ఏమయిందో బిరీన చెప్పరా" అంటూ వాని భుజాలు పట్టుకొని ఊపసాగింది.

ఆ రొండు ట్రాక్టర్లూ ఒకదాని కంటే ఇంగొగటి బేగుగా పోవల్లని పోటీపడుతూ పోతా ఉన్నంట..." ఆగాడు వాడు.

"మళ్లా ఏమయిందో సెప్పరా" అనింది సస్పెన్సు భరించలేక.

"అప్పుడొగ ట్రాక్టర్ రోడ్డు ప్రక్కన ఉండే గుంటలో పడిపోయిందంట"

"ఎవిరికన్నా దెబ్బలూ... మళ్లీ ఏమయిందో సెప్పరా!" భర్తకు ఏమయిందోనని మనసు కువకువ లాడింది అలిమేలుకు.

"ఆరుమంది సచ్చిపోయినారంట. ఇంగొగర్ని ఆసువత్రికి తీసకపోతాఉంటే..." అని వాక్యం పూర్తి చేయకుండానే పరుగు లంగించుకున్నాడు వాడు.

అలిమేలు ఏడుస్తూనే వాణ్ణి వెంబడించింది.

ఓ చోట జనం గుంపుగా నిలబడి ఈ విషయమే చర్చించుకుంటున్నారు.

అలిమేలు అక్కడికి వెళ్లి "ఏమయిందన్నా... ఏమయిందమ్మా... చెప్పు అన్నా... చెప్పు అత్తా..." అక్కడివారినందరినీ ఏడుస్తూ అడగసాగింది.

"నీవు యాల ఇట్లా ఏడుస్తా ఉండావు. ఆ సచ్చిండేవోళ్లు ఎవురో ఏమిటో ఇంకా తెలియనే లేదు... ఊరుకో" అని ఊరడింపసాగారు వాళ్లు.

అలిమేలు గట్టిగా ఏడువసాగింది.

"ఊరుకో అలిమేలూ యాల ఏడుస్తావు. అగో ఆడ ఎవురో వత్తా ఉండారు టౌనునుంచి..." అంది ఒకామె.

ఆ వచ్చినవాణ్ణి అందరూ చుట్టుముట్టారు. యాక్సిడెంట్ ఎలా జరిగిందో, ఎంతమంది మరణించారో, ఎందరికి గాయాలయ్యాయో అనే ప్రశ్నల పరంపరలకు జవాబు చెప్పలేక నిశ్చేష్టుడై నిలబడిపోయాడాయన.

అంతలో ఓ ముసలావిడ వానితో "యాలారా! ఇంతమంది ఇన్ని అడుగుతా ఉంటే బెల్లంగొట్టిన గుండ్రాయిలా ఉండావే నోట్లో ఏమన్నా ముద్దలు దురికిండారా" అని మందలింపుగా అంది .

వాడిలా చెప్పసాగాడు.

"ట్రాక్టర్లు జోరుగా ఒకదాన్ని ఒకటి ఎనకేసే దానికి డైవర్లు తోల్తా ఉండ్రి. కుంటకాడ ఉన్న టర్నింగులో ట్రేలర్ బోల్తా పడిపోయెనంట" కాస్తా ఆగాడు.

"సరే, ఎవరెవిరికి గాయాలో, పెమాదమో సెప్రా" అని ఆత్రం చేశారు.

"ఆరుమంది అక్కడికక్కడే సచ్చిపాయినారంట, ఇంగొగన్ని ఆసువత్రికి తీసుకుపోతావుంటే దార్లోనే సచ్చిపాయనంట"

"వాళ్లెవలెవురన్నా... సెప్పన్నా..." ప్రాధేయపడింది అలిమేలు ఉబుక్కొని వస్తున్న కన్నీటిని బలవంతంగా ఆపుకునే ప్రయత్నం చేస్తూ.

"సత్తెప్ప, గంగాద్రి, వెంకటప్ప, నరసింహులు..." అని ఏవేవో పేర్లు చెబుతున్నాడు.

నరసింహులు పేరు వినగానే అలిమేలు గట్టిగా అరచి క్రింద పడిపోయింది.

ఒకావిడ ఆమెను పొదివి పట్టుకొని నడిపించుకుంటూ ఇంటికి తీసుకువెళుతూ ఓదార్పు మాటలు చెప్పింది.

000

మరుసటిరోజు పోస్టుమార్టమ్ చేశాక శవాల్ని తీసుకొచ్చారు.

జనమంతా కన్నీరు మున్నీరుగా గట్టిగా ఏడుస్తున్నారు. మరికొందరు నోట్లో గుడ్డలు కుక్కుకొని ఏడుపు ఆపుకొనే ప్రయత్నం చేస్తున్నారు.

ఇద్దరాడవాళ్లు అలిమేలును చెరోవైపు పట్టుకొని నడిపించుకుంటూ వస్తున్నారు. రాత్రి అంతా ఏమీ తినకుండా ఏడుస్తూ ఉందేమో చాలా నీరసంగా ఉంది.

భర్త శవాన్ని చూడగానే భోరున ఏడ్చేసింది. సముదాయించే ప్రయత్నం చేశారు తోటి ఆడవాళ్లు.

భర్త శవంమీద పడి "మామా, సీర తెత్తాననీ, పోతాననీ ఎల్లిపోతివి. నీ మాట నిజం సేసుకుంటివే. పండగనాడు నేను కొత్తసీర, నువ్వు కొత్త పంచె కట్టుకొని సంబరం సేసుకుందామని ఎంతో ఆశగా ఉంటిని గదా ఆ ఆశ నిరాశ సేసి పోతివా, ఇంగాడ పండగ మామా" అని ఏదో మనసుకు వచ్చిన దానివలె తటాలున లేచి ఇంట్లోకి వెళ్లి చేతిలో ఓ కవరు పట్టుకొని వచ్చింది.

"ఇగో మామా, నీకోసం నేను ఒగ కొత్త పంచె కొనుక్కోని ఉంటి. సూడు మామా ఒగసారి... కండ్లు తీసి సూడు మామా... నీకీ రంగు చాలా ఇష్టమయిందని ఏరుకొని కొనుక్కుంట మామా... తీసుకో మామా" అని శవాన్ని కుదిపింది. కవర్లో నుంచి ఆ పంచెను తీసి శవం మీద కప్పి అలిమేలు ఏడ్చి ఏడ్చి నిస్తేజంగా ఆ శవంపై పడిపోయింది.

■